# ఇండియన్ ఎకానమీ

## భారతదేశం – సంక్షేమ, అభివృద్ధి పథకాలు

**1.** బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ఎక్కడ ప్రారంభించారు?

1) పానిపట్ 2) జలంధర్ 3) సూరత్ 4) అస్సోం

**2.** సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014, అక్టోబరు 11 2) 2014, మే 11

3) 2014, నవంబరు 11 4) 2015, అక్టోబరు 11

**3.** 'మదన్ మోహన్ మాలవీయ జాతీయ మిషన్' ఏ రంగ అభివృద్ధికి ప్రారంభించారు?

1) విద్యాబోధన 2) అవస్థాపన 3) పట్టణాలు 4) వ్యవసాయం

**4.** ప్రభుత్వ విద్యుత్ పంపిణీని నష్టాల నుంచి రక్షించడానికి ప్రారంభించిన పథకం ఏది?

1) హృదయ్ 2) ఉదయ్ 3) అమృత్ 4) ఉస్తాద్

**5.** మిషన్ ఇంద్రధనుష్ పథకం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) టీకాలు వేయడం 2) ఇన్సులిన్ అందించడం

3) అంబులెన్స్ సౌకర్యం 4) ఏదీకాదు

**6.** వ్యవసాయ రంగ అభివృద్ధి, సమాచారం కోసం ప్రారంభించిన ఛానెల్ ఏది?

1) కిసాన్ పుత్ర 2) జై కిసాన్ 3) కిసాన్ ఛానెల్ 4) కిసాన్ కృష్ణ

**7.** ఉదయ్ (UDAY) పథకాన్ని విస్తరించండి.

1) ఉజ్వల్ డిస్కం అస్యూరెన్స్ యోజన 2) ఉజ్వల్ డెవలప్‌మెంట్ అస్యూరెన్స్ యోజన

3) ఉజ్వల్ డిస్ట్రిబ్యూషన్ & ఆహార యోజన 4) ఉజ్వల్ డిస్ట్రిబ్యూషన్ & ఆరోగ్య యోజన

**8.** స్వచ్ఛ భారత్ మిషన్ ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) 2019 నాటికి అందరికీ మరుగుదొడ్ల సౌకర్యాల కల్పన 2) 2018 నాటికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం

3) 2017 నాటికి అన్ని గ్రామాలకు విద్యుత్ 4) 2016 నాటికి అన్ని గ్రామాలకు తాగునీరు

**9.** రాష్ట్రీయ మాధ్యమిక్ శిక్షా అభియాన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2006 2) 2008 3) 2009 4) 2010

**10.** ప్రధాన్‌మంత్రి జన్‌ధన్ యోజన పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2014, ఆగస్టు 28 2) 2015, ఆగస్టు 28 3) 2015, మే 26 4) 2011, మే 11

**11.** ప్రధాన్‌మంత్రి కృషి సించాయి యోజన ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) వర్షాధార ప్రాంతాలకు తాగునీరు అందించడం 2) వర్షాధార ప్రాంతాలకు సాగునీరు అందించడం

3) అటవీ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి 4) మైదాన ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి

**12.** కిందివాటిలో శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్‌కు చెందని అంశం ఏది?

1) గ్రామాల్లో పట్టణీకరణ సాధించడం 2) ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యం కల్పించడం

3) దీనికి గుజరాత్ నమూనా ఆధారం 4) అటవీ సంపద వృద్ధి

**13.** ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల ప్రచారం కోసం ఏర్పాటైన ఛానెల్ ఏది?

1) ఇందిరా ఛానెల్ 2) అసోం ఛానెల్ 3) అరుణప్రభ ఛానెల్ 4) అరుణోదయ ఛానెల్

**14.** భూసార వినియోగం, అభివృద్ధి అవగాహన కోసం ప్రారంభించిన పథకం ఏది?

1) సాయిల్ జీవన్ కార్డు 2) సాయిల్ హెల్త్ కార్డు 3) జీవన్ సాయిల్ కార్డు 4) ఏదీకాదు

**15.** వాటర్‌షెడ్ కార్యక్రమాల అభివృద్ధికి ప్రారంభించిన పథకం ఏది?

1) సీమాంచల్ 2) వరుణాంచల్ 3) నీరాంచల్ 4) అరుణాంచల్

**16.** యువతలో నైపుణ్యాల వృద్ధి కోసం ప్రారంభించిన పథకం ఏది?

1) స్కిల్ ఇండియా 2) డిజిటల్ ఇండియా 3) అరుణ్ ఇండియా 4) జై భారత్

**17.** వనబంధు కళ్యాణ్ యోజన పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2011 – 12 2) 2014 – 15 3) 2015 – 16 4) 2010 – 11

**18.** స్వచ్ఛ భారత్ పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2014, అక్టోబరు 2 2) 2015, అక్టోబరు 1 3) 2014, అక్టోబరు 5 4) 2015, అక్టోబరు 12

**19.** నమామి గంగ పథకాన్ని ఏ రోజున ప్రారంభించారు?

1) 2015, జులై 4 2) 2014, జులై 10 3) 2015, జులై 10 4) 2014, జులై 2

**20.** జనధన్ యోజన ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) అందరికీ అక్షరాస్యత 2) మహిళా అక్షరాస్యత

3) మహిళలకు బ్యాంక్ సౌకర్యాల కల్పన 4) అందరికీ బ్యాంక్ సౌకర్యాల కల్పన

**21.** 'డిజిటల్ ఇండియా' పథకం ద్వారా 2016 లోగా ఎన్ని గ్రామపంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు?

1) 2.5 లక్షలు 2) 3.5 లక్షలు 3) 4.5 లక్షలు 4) 6.5 లక్షలు

**22.** జాతీయ పెట్టుబడి, మౌలిక సదుపాయాల నిధి ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) అవస్థాపన వృద్ధి 2) ఆరోగ్య రంగ వృద్ధి 3) దేశీయ పెట్టుబడి వృద్ధి 4) విదేశీ పెట్టుబడుల వృద్ధి

**23.** సేతు (SETU) పథకం ఏ రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తుంది?

1) భారీ పరిశ్రమలు 2) విద్యుత్ ప్రాజెక్టులు

3) భారీ నీటి ప్రాజెక్టులు 4) స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు

**24.** ఆహార భద్రత పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2013, ఆగస్టు 20 2) 2013, ఆగస్టు 15 3) 2014, ఆగస్టు 15 4) 2014, జనవరి 26

**25.** జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2001 2) 2003 3) 2005 4) 2010

**26.** భారత్ నిర్మాణ్ పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2004 2) 2005 3) 2008 4) 2010

**27.** నయీ మంజిల్ పథకం ఎవరి అభివృద్ధి కోసం కృషి చేస్తుంది?

1) మైనారిటీల అభివృద్ధి 2) ఎస్సీల అభివృద్ధి 3) ఎస్టీల అభివృద్ధి 4) ఏదీకాదు

**28.** కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1950  2) 1951  3) 1952  4) 1953

**29.** 20 సూత్రాల పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1971  2) 1973  3) 1974  4) 1975

**30.** రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) గ్రామీణ పరిశ్రమలకు విద్యుత్ సౌకర్యం  2) గ్రామీణ మురికివాడలకు విద్యుత్ సౌకర్యం

3) గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం  4) చిన్న పరిశ్రమలకు విద్యుత్ సౌకర్యం

**31.** స్వావలంబన పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2001  2) 2006  3) 2010  4) 2014

**32.** హృదయ్ పథకాన్ని దేశంలో తొలిసారిగా ఎక్కడ ప్రారంభించారు?

1) అజ్‌మేర్  2) గయ  3) వరంగల్  4) అమృత్‌సర్

**33.** 'శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్' పథకం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) స్మార్ట్ గ్రామాల సృష్టి  2) సాంకేతిక గ్రామాల అభివృద్ధి

3) సెజ్‌ల నిర్మాణం  4) వృద్ధి కేంద్రాల ఏర్పాటు

**34.** జాతీయ గ్రామీణ అభివృద్ధి నిధిని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1965  2) 1975  3) 1985  4) 1995

**35.** జవహర్ గ్రామీణ రోజ్‌గార్ యోజన ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) గ్రామీణ నైపుణ్యాల వృద్ధి  2) పట్టణ నైపుణ్యాల వృద్ధి  3) గ్రామీణ ఉపాధి కల్పన  4) పట్టణ ఉపాధి కల్పన

**36.** జాతీయ సాంఘిక సహాయ పథకం (NSAP) ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

1) 1991  2) 1992  3) 1994  4) 1995

**37.** వాంబే పథకం ద్వారా కింది ఏ వర్గాల వారికి ఇళ్లు నిర్మిస్తారు?

1) సివిల్ సర్వీసు ఉద్యోగులకు  2) రాష్ట్ర ఉద్యోగులకు

3) రాజధాని ప్రాంత వాసులకు  4) మురికివాడల ప్రజలకు

**38.** 'ముద్రా బ్యాంక్' కింది ఏ వర్గాలకు రుణ సహాయాన్ని అందించడానికి ప్రాధాన్యం ఇస్తుంది?

1) ఎస్సీ, ఎస్టీలకు  2) ఓబీసీలకు  3) మైనారిటీలకు  4) అందరికీ

**39.** అర్హులకు సబ్సిడీ అందేలా చేయడానికి ప్రారంభమైన పథకం ఏది?

1) జాయ్ (JOY)  2) బూమ్ (BOOM)  3) జామ్ (JAM)  4) జోష్ (JOSH)

**40.** జాతీయ వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికిగల ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) వ్యవసాయదారులకు కనిష్ఠ ధర  2) వ్యవసాయదారులకు గరిష్ఠ ధర

3) వ్యవసాయదారులకు న్యాయమైన ధర  4) వ్యవసాయ దళారులకు న్యాయమైన ధర

**41.** పరంపరాగత్ కృషి వికాస్ యోజన ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) సేంద్రియ వ్యవసాయ వృద్ధి  2) సంకర వ్యవసాయ విత్తనాల వృద్ధి

3) సేంద్రియ కలుపు విత్తనాల వృద్ధి  4) రసాయనాల ఆధారిత వ్యవసాయ వృద్ధి

**42.** నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం (NFFWP – 2004) ఉద్దేశం ఏమిటి?

1) అనుబంధ వేతన ఉపాధి కల్పన
2) ఆహార, వేతనాల కల్పన
3) ఉపాధి, ఆహార భద్రత
4) ఏదీకాదు

**43.** 'అన్నపూర్ణ యోజన' పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1991 2) 1998 3) 1999 4) 2009

**44.** జననీ సురక్ష యోజనను (JSY) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2004 2) 2005 3) 2009 4) 2011

**45.** రాష్ట్రీయ కిశోర్ స్వాస్థ్య కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) కౌమార దశ పిల్లలకు ఆరోగ్య అభివృద్ధి
2) కౌమార దశ పిల్లలకు ఆహార సలహాలు
3) కౌమార దశ పిల్లలకు సాంఘిక సమస్యల నివారణ
4) అన్నీ

**46.** స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజనను (SJSRY) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1991 2) 1997 3) 1994 4) 2001

**47.** స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (SGSY – 1999) ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) గ్రామీణ పేదరిక నిర్మూలన
2) పట్టణ ఉపాధి
3) పట్టణ స్వయం ఉపాధి
4) ఏదీకాదు

**48.** సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనను (SGRY) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2000 2) 2001 3) 2004 4) 2008

**49.** జనశ్రీ బీమా యోజన (2000) ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు బీమా
2) నిరుద్యోగులకు బీమా
3) మహిళలకు బీమా
4) వికలాంగులకు బీమా

**50.** గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరంలో కనీసం 100 రోజుల ఉపాధి కల్పనకు ఉద్దేశించిన పథకం ఏది?

1) MGNREGS (2006)
2) EGS (1972 – 73)
3) TRYSEM (1979)
4) NREP (1980)

**51.** నెహ్రూ రోజ్‌గార్ యోజనను (NRY) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1991 2) 1989 3) 1990 4) 1985

**52.** మహిళా సమృద్ధి యోజన (MSY – 1993) ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) గ్రామీణ స్త్రీల పొదుపు
2) పట్టణ స్త్రీల పొదుపు
3) పట్టణ వికలాంగ స్త్రీల పొదుపు
4) గ్రామీణ వితంతువుల పొదుపు

**53.** స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీని (SFDA) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1971 2) 1974 3) 1984 4) 1994

**54.** కస్తూర్బాగాంధీ ఎడ్యుకేషన్ స్కీమ్ (KGES – 1997) ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) మహిళా అక్షరాస్యత వృద్ధి
2) పట్టణ స్త్రీ అక్షరాస్యత వృద్ధి
3) గ్రామీణ మహిళా ఉపాధి వృద్ధి
4) ఏదీకాదు

**55.** గ్రామాల్లో తాగునీటి కల్పన కోసం ప్రారంభించిన పథకం ఏది?

1) ARWSP (1972 – 73) 2) DPAP (1973)
3) MFALA (1973) 4) SFDA (1974)

**56.** సమీకృత గ్రామీణ అభివృద్ధి పథకాన్ని (IRDP) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1990 2) 1980 3) 1960 4) 1970

**57.** కమాండ్ ఏరియా అభివృద్ధి పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1985 2) 1995 3) 1975 4) 1965

**58.** తెలంగాణలోని ఏ నగరం హృదయ్ పథకం కింద ఎంపికైంది?

1) ఖమ్మం 2) కరీంనగర్ 3) వరంగల్ 4) ఆదిలాబాద్

## జవాబులు

1-1; 2-1; 3-1; 4-2; 5-1; 6-3; 7-1; 8-1; 9-3; 10-1; 11-2; 12-4; 13-3; 14-2; 15-3; 16-1; 17-2; 18-1; 19-2; 20-4; 21-1; 22-1; 23-4; 24-1; 25-3; 26-2; 27-1; 28-3; 29-4; 30-3; 31-3; 32-3; 33-1; 34-3; 35-3; 36-4; 37-4; 38-1; 39-3; 40-3; 41-1; 42-1; 43-3; 44-2; 45-4; 46-2; 47-1; 48-2; 49-1; 50-1; 51-2; 52-1; 53-2; 54-1; 55-1; 56-2; 57-3; 58-3.

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# భారతదేశ ఆర్థికాభివృద్ధి

## మధ్యయుగ భారత ఆర్థిక వ్యవస్థ

**భారతదేశ చరిత్రలో క్రీ.శ. 8వ శతాబ్దం నుంచి 18వ శతాబ్దం వరకు ఉన్న కాలాన్ని మధ్యయుగం అంటారు. ఈ కాలంలో ఉత్తర భారతదేశాన్ని రాజపుత్రులు, ఢిల్లీ సుల్తానులు, మొగల్ చక్రవర్తులు పరిపాలించగా, దక్షిణ భారతదేశాన్ని చోళులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగర రాజులు, బహమనీ సుల్తానులు పరిపాలించారు. మొగల్ చక్రవర్తులకు సమకాలీనంగా దక్షిణ భారతదేశంలో శివాజీ స్వరాజ్యాన్ని స్థాపించాడు. మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ గురించి తెలుసుకోవాలంటే అప్పటి వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ రంగాల అభివృద్ధిని అధ్యయనం చేయాలి.**

మధ్యయుగ ప్రధాన లక్షణం భూస్వామ్య వ్యవస్థ లేదా ఫ్యూడలిజం. భారతదేశంలో ఆర్.ఎస్. శర్మ అనే చరిత్రకారుడు తొలిసారిగా ఫ్యూడలిజం లేదా భూస్వామ్య వ్యవస్థ అనే పదాన్ని ఉపయోగించాడు. హర్బన్స్ ముఖియా దాన్ని స్వేచ్ఛా రైతాంగ ఆర్థిక వ్యవస్థ అని పేర్కొంటే, ఇర్ఫాన్ హబీబ్ అనే చరిత్రకారుడు 'మధ్యయుగ ఆర్థికవ్యవస్థ' అనే పద ప్రయోగమే ఉత్తమం అని పేర్కొన్నాడు. రాజులు తమ ఉద్యోగులకు జీతాలను నగదు రూపంలో కాకుండా భూమి, జాగీర్ల రూపంలో ఇవ్వడం వల్లే క్రీ.శ.7వ శతాబ్దంలో భూస్వామ్య వ్యవస్థ విస్తరించింది. వాస్తవానికి భూస్వామ్య వ్యవస్థకు పునాది గుప్త యుగంలోనే పడింది. భూమిని పొందిన వ్యక్తులు ఆ భూములను కౌలుకు ఇవ్వడం ద్వారా కౌలు రైతులు, బానిసలు, అర్ధబానిసలు పుట్టుకొచ్చారు.

### రాజపుత్ర యుగం

రాజపుత్ర యుగంనాటి ఆర్థిక వ్యవస్థను తెలుసుకోవడానికి అల్‌బెరూని రచించిన కితాబ్-ఉల్-హింద్ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ యుగంలోనే భూస్వామ్య ప్రభువులు వచ్చారు. వారిని సామంతులని, రాణాలని పిలిచేవారు. రాజు తన ఉద్యోగులకు ఇచ్చే భూమిని భోగ లేదా జమీ అనేవారు. వ్యవసాయం ద్వారా వచ్చే మిగులును ప్రత్యక్ష పాత్రలేని వ్యక్తులు హరించే భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ ఆవిర్భవించింది.

★ భూస్వామ్య ప్రభువుల విధానాల కారణంగా 'కనీసపు పంటలు' మేలని రైతులు భావించారు. అదనపు పంటలు లేకపోవడం, అంతర్గత అస్థిరత, రాజ్యాల మధ్య నిరంతర పోరాటాల వల్ల వాణిజ్యం తగ్గి, నాణేల చెలామణి కూడా తగ్గిపోయింది. అరబ్ యాత్రికుల రచనల ప్రకారం రాజపుత్ర యుగంలో చైనా కంటే భారతదేశంలో పట్టణాల సంఖ్య తక్కువగా ఉంది. పశ్చిమాసియా, ఆగ్నేయాసియాలతో వ్యాపారం చేసేవారు. పర్షియన్ గల్ఫ్‌లోని సిరాజ్ రేవు పట్టణం వ్యాపారానికి ఆయువుపట్టుగా ఉండేది. భారతదేశానికి కర్పూరం, దంతం, కాగితం, వజ్రాలు, గంధపు చెక్క లాంటివి దిగుమతి అయ్యేవి. ఇక్కడి నుంచి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, మందులు, ఆభరణాలు ఎగుమతి అయ్యేవి.

★ పశ్చిమ దేశాలకు సుగంధ ద్రవ్యాలు, ఆగ్నేయాసియాకు మందులు, చైనాకు ఆభరణాలు, సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసేవారు. తూర్పు కోస్తాలో లభించే బుఖారిమ్స్ అనే వస్త్రాలకు మంచి గిరాకీ ఉండేదని మార్కోపోలో రాశాడు. మధ్యయుగంలో అరబ్బులు నౌకా వాణిజ్యంలో ముందంజ వేశారు. అరబ్బులతో వ్యాపారం వల్ల రాష్ట్రకూట రాజ్యం ఐశ్వర్యవంతమైంది. రాష్ట్రకూటుల కాలంలో వంశపారంపర్య అధికారులను నాడ్‌గవుండులు లేదా దేశగ్రాముక్తాలు అనేవారు. వీరి నుంచే దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు ఆవిర్భవించారు.

★ మహ్మదీయ దండయాత్రల వల్ల ముఖ్యంగా గజనీ మహమ్మద్ దండయాత్రతో భారత ఆర్థిక వ్యవస్థలో క్షీణ లక్షణాలు ప్రారంభమయ్యాయి. గజనీ తన దాడుల ద్వారా దేశసంపదను నాశనం చేశాడని అతడితో వచ్చిన అల్‌బెరూని పేర్కొన్నాడు. అల్‌బెరూని తన కితాబ్-ఉల్-హింద్ గ్రంథంలో నాటి ఆర్థిక అంశాలను ప్రస్తావించాడు. భూమిశిస్తు పంటలో 1/6వ వంతుగా ఉండేదని, బ్రాహ్మణులకు తప్ప మరెవ్వరికీ పన్ను మినహాయింపు లేదని రాశాడు. కానీ భూస్వామ్య ప్రభువులు రైతులను పీడించే విధానాల గురించి తన రచనల్లో ప్రస్తావించలేదు.

### ఢిల్లీ సుల్తానుల యుగం

★ క్రీ.శ. 1206 నుంచి 1526 వరకు ఢిల్లీ సల్తనత్‌ను అయిదు రాజవంశాలు పరిపాలించాయి.

★ ఈ కాలంలో భూమిశిస్తు విధానంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. రైతులను దోపిడీ చేసి, అపారమైన నిధులను సమీకరించడం ఢిల్లీ సుల్తానుల ఆర్థిక పాలనలో ముఖ్య లక్షణం. సుల్తానుల కాలంలో భూములను మూడు ప్రధానమైన రకాలుగా వర్గీకరించారు.



R-26-11-16

అవి: 1) ఇక్తా భూములు

2) ఖలీసా భూములు

3) మదద్–ఇ–మాష్ లేదా సమూర్‌ఘర్ భూములు

★ ఇక్తా భూమిపై వచ్చే ఆదాయాన్ని కులీన వర్గాలకు, అధికారులకు కేటాయించేవారు. సుల్తాన్ సొంత భూమిని ఖలీసా భూమి అనేవారు. ఈ భూముల నుంచి వచ్చే ఆదాయం నేరుగా ప్రభుత్వ ఖజానాకు చేరేది. కవులు, పండితులు, కళాకారులు, మత సంబంధ వ్యక్తులకు ఇచ్చే భూములను మదద్-ఇ-మాష్ భూములు అనేవారు. జమ అంటే ప్రతి ప్రాంతం చెల్లించే భూమి శిస్తు అంచనా. ఈ జమను సుల్తానులే తయారు చేయించేవారు.

★ అల్లావుద్దీన్ ఖిల్జీ నగదు రూపంలో జీతాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి, ఇక్తా పద్ధతిని రద్దు చేశాడు. భూదానాలను రద్దు చేసి వాటిని ఖలీసా భూములుగా మార్చాడు. శిస్తును ధన, ధాన్య రూపంలో చెల్లించే ఏర్పాట్లు చేశాడు. కానీ అతడి కాలంలోనే భూమి శిస్తు 1/3వ వంతు నుంచి 1/2వ వంతుకు పెరిగింది.

★ ప్రాచీన కాలంలో 1/6వ వంతు భూమిశిస్తు ఉండేది. ఇది మధ్య యుగంలో 1/3వ వంతుకు చేరింది. కానీ అల్లావుద్దీన్ ఖిల్జీ, మహ్మద్‌బిన్ తుగ్లక్ లాంటివారు దాన్ని 1/2వ వంతుకు పెంచేశారు. హిందువులపై అత్యధిక పన్నులు విధించిన ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ.

★ ఢిల్లీ సుల్తానులు జకత్, జిజియా, ఖరాజ్, ఖామ్స్ అనే నాలుగు ప్రధాన పన్నులనే వసూలను చేసేవారు. ముస్లిం ఆస్తులు, భూములపై విధించే పన్ను జకత్. ముస్లిమేతరుల నుంచి వసూలు చేసే పన్ను జిజియా.

★ అన్ని వర్గాల వారి నుంచి వసూలు చేసే భూమి పన్ను ఖారజ్/ ఖరాజ్. యుద్ధ సమయంలో కొల్లగొట్టిన ధనంలో వాటాను ఖామ్స్ అనేవారు. ఇది సైనికులకు 1/5వ వంతు, రాజ్యానికి 4/5వ వంతు లభించేది. ప్రభుత్వానికి అధిక ఆదాయం ఖరాజ్ నుంచి వచ్చేది. తర్వాత కాలంలో ఉషర్, ష్రబ్ అనే నీటి పన్నులను కూడా వసూలు చేశారు. గనుల మీద, గుప్త సంపదల మీద 1/5వ వంతు పన్ను విధించేవారు.

## పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు

సమకాలీన చరిత్రకారులైన ఇబన్ బటూటా, ఇసామీ, బరానీ లాంటివారు అప్పటి ఆర్థిక వ్యవస్థను గురించి వివరించారు. మహ్మద్‌బిన్ తుగ్లక్ కాలంలో వచ్చిన మొరాకో యాత్రికుడు ఇబన్ బటూటా భారత్‌లో ఉత్పత్తి అయ్యే వస్తువులు, రహదారులు, ప్రజల జీవన పరిస్థితుల గురించి వివరించాడు.

★ తూర్పు ఇస్లాం రాజ్యాల్లో ఢిల్లీని మించిన పట్టణం లేదని పేర్కొన్నాడు. కండెన, విల్లు, రాట్నం లాంటి నేతకార్మికుల పరికరాలను తురుష్కులు భారతదేశంలో ప్రవేశపెట్టారు. గుజరాత్, బెంగాల్ వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందాయి. తురుష్కులు భారత్‌లో పట్టు పరిశ్రమను అభివృద్ధి చేశారు.

★ బెంగాల్‌లో ముడిపట్టును ఉత్పత్తి చేసినప్పటికీ ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి ముడిపట్టు దిగుమతి చేసుకునేవారు. భవన నిర్మాణ కార్యక్రమంలో సున్నాన్ని సిమెంట్‌లా వాడటం, వాల్టెడ్ రూఫింగ్ లాంటి పద్ధతులను ప్రవేశపెట్టారు. ఢిల్లీలోని భవన నిర్మాణ మేస్త్రీలు, రాళ్లు కొట్టేవారు (శిల్పులు) ఎంతో నైపుణ్యం ఉన్నవారని అమీర్ ఖుస్రూ పేర్కొన్నాడు.

★ తీర ప్రాంతాల్లో, ఉత్తర భారతదేశంలో మార్వాడీలు వ్యాపార ఆధిపత్యాన్ని కలిగి ఉండేవారు. ముస్లిం మతంలోని బోహ్రాశాఖ వ్యాపారంలో అధికంగా పాల్గొనేది. పశ్చిమాసియా, మధ్యాసియా దేశాలకు జరిగే వ్యాపారం హిందూ వర్గమైన ముల్తానీల అధీనంలో ఉండేది. ముల్తానీలు చాలా ధనవంతులని బరానీ పేర్కొన్నాడు. నాటి బానిస వ్యవస్థ గురించి, వారి వలసల గురించి ఇసామీ వివరించాడు.

★ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధార వృత్తులు అభివృద్ధి చెందాయి. ఆహార, వాణిజ్య పంటలను ప్రోత్సహించారు. గ్రామ పెద్ద ముఖద్దమ్, చిన్న చిన్న భూస్వాముల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉండేవి. నీరు అధికంగా లభించే ప్రాంతాల్లో మూడు పంటలను కూడా పండించేవారని ఇబన్ బటూటా పేర్కొన్నాడు.

★ అల్లావుద్దీన్ ఖిల్జీ మార్కెట్ సంస్కరణలు అమలు చేశాడు. దివాన్–ఇ–రియాసత్ అనే మార్కెట్ శాఖను, షహనా–ఇ–మండి అనే ఉన్నతాధికారిని నియమించాడు. ఇతడి మార్కెట్ సంస్కరణలు దేశమంతా ఉన్నాయని జియా ఉద్దీన్ బరాని పేర్కొన్నాడు. కానీ సైనిక పటాలాలున్న ప్రాంతాల్లోనే అమలయ్యాయని అనేకమంది చరిత్రకారులు పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బందిలో

www.eenadupratibha.net

అవినీతిని నిర్మూలించడానికి దివాన్-ఇ-మస్తక్‌రాజ్ అనే శాఖను అల్లావుద్దీన్ ఖిల్జీ ఏర్పాటు చేశాడు. బెంగాల్ నుంచి మేలురకం బియ్యాన్ని మలబార్, గుజరాత్‌లకు సరఫరా చేసేవారు. అవధ్, కారా, అలహాబాద్ ప్రాంతాల్లో గోధుమలు అధికంగా పండేవి. అడవులను నరికించి, వ్యవసాయ భూములుగా మార్చిన తొలి ఢిల్లీ సుల్తాన్ బాల్బన్.

★ వ్యవసాయాభివృద్ధికి అనేక నీటి పారుదల కాలువల్ని తవ్వించిన ఫిరోజ్‌షా తుగ్లక్ రైతు బాంధవుడిగా పేరుపొందాడు. దివాన్-ఇ-ఖైరత్ అనే సంక్షేమ శాఖను, దివాన్-ఇ-బందగాని అనే బానిస శాఖను ఫిరోజ్‌షా తుగ్లక్ ఏర్పాటు చేశాడు.

★ దివాన్-ఇ-కోహి అనే ప్రత్యేక వ్యవసాయ శాఖను మహ్మద్‌బిన్ తుగ్లక్ ప్రారంభించాడు. ఢిల్లీ సుల్తానులు అనేక రకాల నాణేలను చలామణిలోకి తెచ్చారు. టంకా అనే వెండి నాణెం, జటాల్ అనే రాగినాణేలను ఇల్‌టుట్ మిష్/ఇల్తుమష్ ప్రవేశపెట్టాడు. ప్రిన్స్ ఆఫ్ మనీయర్ (కరెన్సీ యువరాజు)గా పేరొందిన మహ్మద్‌బిన్ తుగ్లక్ టోకెన్ కరెన్సీని, బిరంజ్ అనే నాణేలను ముద్రించాడు. ఫిరోజ్‌షా తుగ్లక్ అదా, బిఖ్ అనే నాణేలను ప్రవేశపెట్టాడు. 'సుల్తాన్ కిరీటంలోని ప్రతి ముత్యం పేద రైతుల కన్నీటి నుంచి ఘనీభవించిందే' అని అమీర్‌ఖుస్రూ పేర్కొన్నాడు.

★ గుజరాత్‌లోని కాంబే నూలు వస్త్రాలు, నాణ్యత, చౌక ధరలకు ప్రసిద్ధి చెందింది. మలబార్ ప్రాంతం కూడా నూలు వస్త్రాలకు ప్రఖ్యాతిగాంచింది. బంజారా తెగవారు సరకులను వివిధ ప్రాంతాలకు రవాణా చేసేవారు.

★ వస్త్రాలు, మిరియాలు, సుగంధ ద్రవ్యాలు, ధాన్యం, చక్కెర ప్రధాన ఎగుమతులు. గుర్రాలు, ఎండు పండ్లు, ఉప్పు, రాగి లాంటివి నాటి భారత ప్రధాన దిగుమతులు. కుతుబుద్దీన్ ఐబక్ 1/10వ వంతు శిస్తు వసూలు చేసేవాడు. మహ్మద్‌బిన్ తుగ్లక్, ఘరి అనే ఇంటి పన్నును, చరి/చరాయి అనే (పచ్చిక బయళ్లపై) పన్ను ప్రవేశపెట్టాడు. భారతదేశంలో సెరికల్చర్‌ను తురుష్కులు అభివృద్ధి చేశారు. ఢిల్లీ సుల్తానుల కాలంలో గుర్రాలపై 'అబ్‌వాబ్స్' అనే పన్నును విధించేవారు.

### చోళ యుగం

★ దక్షిణ భారతదేశంలో చోళులు వ్యవసాయ, వాణిజ్య పరిశ్రమ రంగాల అభివృద్ధికి కృషి చేశారు. వీరు తంజావూరును రాజధానిగా చేసుకుని పాలించారు. స్థానిక స్వపరిపాలనా పితామహులుగా పేరుగాంచారు. అప్పటి ధనవంతులైన భూస్వాములను మువ్వేంద వేలన్, అరయ్యార్ అని పిలిచేవారు. అనేక వర్గాలవారికి భూములను దానం చేశారు.

★ బ్రాహ్మణులకు దానం చేసిన భూములను బ్రహ్మదేయ, బ్రాహ్మణేతరులకు దానం చేసిన భూమిని వెల్లన్ వాగై, దేవాలయాలకు ఇచ్చిన భూములను దేవమేయ / దేవాదాన / తిరునాముత్తక్కని, పాఠశాలలకు ఇచ్చిన భూమిని శాలభోగ, జైన సంస్థలకు ఇచ్చిన భూమిని పళ్లిచ్చందం అని పేర్కొనేవారు. అప్పటి గ్రామీణ జీవితం గురించి పెరియపురాణ గ్రంథం వివరిస్తోంది.

## మాదిరి ప్రశ్నలు

**1.** మధ్యయుగ భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణం-

1) బానిస వ్యవస్థ 2) భూస్వామ్య వ్యవస్థ

3) పెట్టుబడిదారీ వ్యవస్థ 4) మర్కంటైలిజమ్

**2.** భారతదేశంలో తొలిసారిగా భూస్వామ్య వ్యవస్థ అనే పదప్రయోగం చేసిన చరిత్రకారుడు ఎవరు?

1) రోమిల్లా థాపర్ 2) హర్బన్స్ ముఖియా

3) ఇర్ఫాన్ హబీబ్ 4) ఆర్.ఎస్. శర్మ

**3.** మధ్యయుగ భారత ఆర్థిక వ్యవస్థను 'స్వేచ్ఛాయుత రైతాంగ ఆర్థిక వ్యవస్థ' అని తెలిపింది ఎవరు?

1) రోమిల్లా థాపర్ 2) హర్బన్స్ ముఖియా

3) ఇర్ఫాన్ హబీబ్ 4) ఆర్.ఎస్. శర్మ

**4.** భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థ ఎప్పుడు ఆవిర్భవించింది?

1) మౌర్య యుగం 2) గుప్త యుగం

3) రాజపుత్ర యుగం 4) ఢిల్లీ సుల్తానుల యుగం

www.eenadupratibha.net

**5.** భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థ ఏ కాలంలో బాగా విస్తరించింది?

1) క్రీ.శ. 7వ శతాబ్దం
2) క్రీ.పూ. 7వ శతాబ్దం
3) క్రీ.శ. 8వ శతాబ్దం
4) క్రీ.పూ. 6వ శతాబ్దం

**6.** రాజు తన ఉద్యోగులకు ఇచ్చే భూమిని ఏ పేరుతో పిలిచేవారు?

1) భోగ
2) జమీ
3) ఇక్తా/జాగీర్
4) అన్నీ

**7.** మధ్యయుగ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కింది అంశాల్లో సరికానిది ఏది?

1) రైతులు కనీస పంటలను పండించటమే మేలని భావించారు.
2) రాజపుత్ర యుగంలో భారత్‌లో కంటే చైనాలో పట్టణాల సంఖ్య తక్కువ.
3) మిగులు సంపదను కోటల నిర్మాణం, అలంకారానికి ఖర్చు పెట్టేవారు.
4) వ్యవసాయ మిగులును ప్రత్యక్ష పాత్రలేని వ్యక్తులు హరించేవారు.

**8.** క్రీ.శ. 7వ శతాబ్దంలో సముద్ర, భూమార్గాలపై అధిపత్యాన్ని పొందింది ఎవరు?

1) అరబ్బులు
2) తురుష్కులు
3) ఐరోపావారు
4) రాజపుత్రులు

**జవాబులు**

1-2; 2-4; 3-2; 4-2; 5-1; 6-4; 7-2; 8-1.

రచయిత: బి. నాగరాజు

www.eenadupratibha.net
www.eenadupratibha.net